Better services to Electricity consumers

# విద్యుత్తు వినియోగదారులకు మెరుగైన సేవలు



బాధిత కుటుంబానికి చెక్కు అందిస్తున్న విద్యుత్తు నియంత్రణ మండలి ఛైర్మన్, ఎమ్మెల్యే

**బోయినపల్లి, న్యూస్‌టుడే:** విద్యుత్తు వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యమని రాష్ట్ర విద్యుత్తు నియంత్రణ మండలి ఛైర్మన్ శ్రీరంగారావు పేర్కొన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండల కేంద్రంలో శుక్రవారం సెస్ విద్యుత్తు వినియోగదారుల సమస్యల పరిష్కార సదస్సు నిర్వహించారు. సెస్ పరిధిలోని వినియోగదారులు తమ సమస్యలను ఛైర్మన్ దృష్టికి తీసుకొచ్చారు. ఎన్‌పీడీసీఎల్, సెస్ పరిధిలోని వినియోగదారులకు అందుతున్న సేవల్లో వ్యత్యాసం, రుసుంలపై ...తులు ఆవేదన వ్యక్తం చేశారు. ...ంత మంది సెస్ అధికారులు ...నియోగదారులపై దురుసుగా ...ర్తించడంతోపాటు సకాలంలో ...ందించడం లేదని వాపో...మారు. మాన్వాడలో ఓ రైతు విద్యుత్తు కనెక్షన్ కోసం ఐదు స్తంభాలకు రూ.68 వేలు చెల్లించినట్లు పేర్కొన్నారు. ఎన్‌పీడీసీఎల్‌లో ఎలాంటి రుసుం లేకుండా స్తంభాలు వేస్తారన్నారు. కార్యాలయంలో టోల్ ఫ్రీ నంబరు పనిచేయడం లేదని, ఫిర్యాదుదారులకు రశీదు ఇవ్వడం లేదన్నారు. సీజీఆర్‌ఎఫ్ సమావేశం ఉన్న సమయంలో గ్రామాల్లో దండోరా వేయించడంతోపాటు ప్రజాప్రతినిధులకు సమాచారం అందించాలన్నారు. విద్యుత్తు కనెక్షన్‌ల సమయంలో శ్రమదానం పేరుతో రైతులతో పని చేయిస్తున్నారని, ఆర్థికంగా దోచుకుంటున్నారని ఆరోపించారు. ప్రమాదవశాత్తు రైతులు మృతి చెందితే కుటుంబ సభ్యులకు త్వరితగతిన పరిహారం అందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆన్‌లైన్ సేవలు అందుబాటులోకి తేవాలన్నారు. ఫాజుల్‌నగర్‌కు చెందిన వీడబ్ల్యూ పర్శరాం మూడేళ్ల క్రితం విద్యుత్తు ప్రమాదంలో మృతి చెందగా ఉద్యోగం కల్పించాలని అతని భార్య గీత ఇద్దరు పిల్లలతో వచ్చి ఛైర్మన్‌ను కలిసి రోదించింది. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ వినియోగదారులతో శ్రమదానం చేయిస్తే అధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు. మూడేళ్లుగా ఒకే చోట పని చేస్తున్న హెల్పర్లను వెంటనే బదిలీ చేయాలని ఎండీకి సూచించారు. చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ మాట్లాడుతూ అధికారులు బాధ్యతాయుతంగా పనిచేసి రైతుల సమస్యలు పరిష్కరించాలన్నారు. వినియోగదారుల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని చెప్పారు. అనంతరం రామన్నపేటకు చెందిన రైతు హన్మంతరెడ్డి, నీలోజిపల్లికి చెంది మల్లారెడ్డి విద్యుత్తు ప్రమాదంలో మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులకు రూ.5 లక్షల చెక్కులు ఎమ్మెల్యేతో కలిసి అందించారు. కార్యక్రమంలో ఎంపీపీ పర్లపల్లి వేణుగోపాల్, ఎండీ రామకృష్ణ, ఎస్ఈ మాధవరావు, డీఈ రఘుపతి, ఏఈ రాకేశ్‌రెడ్డి, సామాజిక కార్యకర్త సంపత్‌రావు, విశ్రాంత సీఐ కృష్ణారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యుత్ వినియోగదారుల సమస్యలను పరిష్కరించాలి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రవిశంకర్

బోయినపల్లి, ఏప్రిల్ 16: విద్యుత్ వినియోగదారుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. బోయినపల్లి మండల కేంద్రంలో శుక్రవారం సెస్ ఆధ్వర్యంలో వినియోగదారుల సమస్యల పరిష్కార సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడక ముందు సమైక్యాంధ్ర పాలనలో విద్యుత్ కోసం రైతన్నలు రోడ్డెక్కే పరిస్థితి ఉండేదని అన్నారు. రైతుల శ్రేయస్సు కోసం సీఎం కేసీఆర్ సాగుకు 24 గంటల కరెంట్‌ను అందిస్తున్నారన్నారు. పరిశ్రమలకు సైతం పవర్ హాలీడే ప్రకటించేదని ప్రస్తుతం 24 గంటలు సరఫరా అవుతోందన్నారు. సెస్ పరిధిలోని అన్ని గ్రామాల రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు పని చేయాలన్నారు. గతంలో విద్యుదాఘాతంతో మరణించిన వారి కుటుంబ సభ్యులకు రూ.5లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సెస్ ఎండీ రామకృష్ణ, విద్యుత్ నియంత్రణ మండలి చైర్మన్ రంగారావు, ఎంపీపీ పర్లపల్లి వేణుగోపాల్, జడ్పీటీసీ కత్తెరపాక ఉమకొండయ్య, సెస్ అధికారులు, వినియోగదారులు తదితరులు పాల్గొన్నారు.